www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 20 ఆగస్టు 2025
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

55 మంది వికలాంగ పిల్లలకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

కిమ్స్ ఆధ్వర్యంలో ఈదరపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న హరి మనోవికాస కేంద్రంలో మంగళవారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. కిమ్స్ డాక్టర్ పి.రామకృష్ణ సమక్షంలో ఈ క్యాంపు జరిగింది. ఇందులో భాగంగా చిన్నపిల్లల వైద్యులు, చర్మవ్యాధులు, ఫిజియోథెరపీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్ టీం వికలాంగ పిల్లలకు స్పీచ్, ఎంఆర్, ఆర్థో విభాగాలను పరీక్షించి మందులు ఉచితంగా అందించారు. 55 మంది వికలాంగ పిల్లలకు పరీక్షలు నిర్వహించారు. శస్త్ర చికిత్సలు అవసరమైతే వారికి ఉచితంగా కిమ్స్ హాస్పటల్ లో ఆపరేషన్ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో హరి మనోవికాస కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.రాజశేఖర్, డైరెక్టర్ ఎస్.రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ల బృందం

వరదతో అప్రమత్తం

గురజాపు లంకలో వరద పరిస్థితిని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ మాధవి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పొంచి ఉన్న వరద ముంపును ఎదుర్కొనేందుకు యంత్రాంగం సన్నద్ధం కావాలని ఇన్‌ఛార్జ్ డిఆర్‌ఒ, అమలాపురం ఆర్‌డిఒ కె.మాధవి ఆదేశించారు. మండలంలోని లంక గ్రామాలైన గురజాపు లంక, కూనాలంక తదితర గోదావరి పరివాహక గ్రామాలను మంగళవారం ఆర్‌డిఒ మాధవి సందర్శించి వరద పరిస్థితిని అంచనా వేశారు. ముందస్తు హెచ్చరిక నేపథ్యంలో వరద ఉధృతి పెరిగితే ముంపు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు మరపడవలు సిద్ధంగా ఉంచాలని, సురక్షిత ప్రాంతాలకు తరలించి సందర్భంలో బాధితులకు లైఫ్ జాకెట్లు ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని, గజ ఈతగాళ్ళు, ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని, పునరావాస కేంద్రాల వద్ద జనరేటర్లను అందుబాటులో ఉంచి, కరెంట్ లేని సమయంలో జనరేటర్‌కు అవసరమైన (డీజిల్) అందుబాటులో ఉంచాలన్నారు. తద్వారా విద్యుత్ సరఫరా చేయాలని, అలాగే పునరావాస కేంద్రాలకు తరలించిన బాధితులకు భోజన సదుపాయం, తాగడానికి వాటర్ బాటిల్స్ సిద్ధంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గర్భిణులు, బాలింతలను ముందస్తుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించి విధంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, వరదలకు పాములు, విషపురుగులు సంచరించే అవకాశం ఉన్నందున ఎవరైనా ప్రమాదవశాత్తూ విష సర్పాల కాటుకు గురైతే తక్షణమే చికిత్స అందించే విధంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంబంధిత వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలన్నారు. వృద్ధులు, నడవలేని వారిని ముందస్తుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, పశువులను ఏటిగట్టు పైకి తరలించి వాటికి అవసరమైన దాన, పశుగ్రాసం కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వరద నీటిలో ఎవరు సంచరించకుండా మరపడవలు పైనే రాక పోకలు సాగించే విధంగా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన నిత్యావసరాలు, వైద్య సేవలు అందుబాటులో ఉంచాలంటూ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఇక్కడ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు ప్రణాళికలను రూపొందించు కోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ముంపునకు గురవుతున్న పంటలను పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎన్వీ. సత్యనారాయణ, స్పెషల్ ఆఫీసర్ ఎస్.మధు సూదనరావు, తహశీల్దార్ టి.సుభాష్, ఎంపిడిఒ టి. వెంకటాచారి, పంచాయతీ రాజ్ డిఇ కె.శ్రీనివాసరావు, ఎస్ఐ డి.జ్వాలా సాగర్, డివిజిఒ, వేణుగోపాల్ పంచాయతీ కార్యదర్శి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సిద్ధంగా ఉండాలి

ప్రజాశక్తి -అమలాపురం

వాయుగుండం మూలంగా ఒకవైపు భారీ వర్షాలు, మరో వైపు గోదావరి నది పరీవాహ ప్రాంతాలలో నుండి ఉధతంగా వస్తున్న వరద మూలంగా సహాయక చర్యలకు ప్రభుత్వం సమా యత్తమైందని ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు అధి కారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గోదావరి నది ఉధృతి కారణంగా నది తీర్రాంత గ్రామ ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని గోదావరి హెడ్ వర్క్స్ ఇంజినీర్లు ను గోదావరి ఏటి గట్టు వెంబడి బలహీన ప్రాంతాలలో ఇసుక బస్తాలు అమర్చి బలహీనంగా ఉన్న గట్లను బలోపేతం చేయాల ని ఆదేశించినట్లు తెలిపారు. ఏటిగట్టు వెంబడి ఎటువంటి గండ్లు పడకుండా అప్రమ త్తంగా అధికారులు వ్యవహ రించాలన్నారు. భారీ వర్షా లు మూలంగా పల్లపు లోతట్టు ప్రాంతాలు జల మయం అయ్యే అవకాశా లు ఉన్నాయని. మరోవైపు గోదావరి వరద ఉధృతి పెరిగితే వీరిని సురక్షిత ప్రాంతాలకు లేదా పునరా వాస కేంద్రాలకు ముంపు బాధితులను తరలించేందుకు పడవలు లైఫ్ జాకెట్లతో సహా సిద్ధం చేసుకోవడంతో పాటుగా గజఈతగాళ్లను మత్స్య శాఖ సహకారంతో నియమించి పోలీస్ యంత్రాంగం సమన్వయంతో సహాయ చర్యలకు ఉపక్రమించాల్సి ఉంటుందన్నారు. వరద పరిస్థితుల నేప థ్యంలో అవసరమైతే ముంపు బాధితులకు ఆహారం సురక్షితమైన త్రాగునీరు పునరావాస కేంద్రాలలో వసతి వంటి సౌకర్యాలు కల్పనకు అధి కారులు సిద్ధపడాలని సూ చించారు. ఇప్పటికే అమలాపురం కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధి కారులు క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నారని ఆయన వెల్లడించారు. గోదావరి నది నీటిమట్టం ప్రవాహస్థాయి వేగం అనుగుణంగా మొదటి హెచ్చరి కలో ముంపు బారిన పడే ప్రాంతాలలో అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలన్నారు . నది తీరం వెంబడి ఎవరు నదిలో స్నానాలకు, మత్స్యకారులు సముద్రంపై చేపల వేటకు వెళ్లరాదని ఆయన స్పష్టం చేశారు.

కోటిపల్లి వద్ద పెరుగుతున్న గోదావరి

మునిగిన స్నాన ఘట్టాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

భారీ వర్షాలకు గోదావరి నదికి వరద ప్రవాహం పెరిగింది. దీంతో కోటిపల్లి వద్ద స్నాన ఘట్టాలు మునిగి పోయాయి. రెండు నెలలుగా గోదావరికి వరదనీటి ఉధృతి పెర గడంతో రేవులో అమలాపురం వైపు ప్రయాణాలు నిలిపివేశారు. దీనితో కోటిపల్లి రేవులో తిరిగే పంట్లు, పడవలు ఒడ్డుకు చేరుకున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు వీలు లేకుండా గోదావరి నది నిండుకుండల ప్రవహిస్తోంది. ప్రయాణాలు నిలిచిపోవడంతో ఎప్పుడు ప్రయాణికులతో కిటకిటలాడే కోటిపల్లి రేవు నిర్మాణష్యంగా మారింది. ఇక రేవులో ప్రయా ణాలు నిలిచిపోవడంతో కోటిపల్లి రేవులో వాణిజ్య వ్యాపారాలు మూతపడ్డాయి. భారీ వర్షాలకు వరదనీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచినా వేస్తున్నారు. మండల రెవెన్యూ అధికారులు నిరంతరం రేవును పర్యవేక్షిస్తున్నారు. అదేవిధంగా బలహీనంగా ఉన్నవి ఏటిగట్లను ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీ చేస్తూ అప్రమత్తంగా ఉన్నారు. మరో మూడు రోజులపాటు కురిసే వర్షాలకు మరింతగా గోదావరిలో వరద నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇప్పటికే లంకల్లోని పలు వాణిజ్య పంటలు నీట మునిగి లంక రైతులకు నష్టం వాటిల్లింది.

పల్లపు ప్రాంతాలు జలమయం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని గ్రామాలలో పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. నాలుగు రోజులుగా జనజీవనం స్తంభించింది. ప్రజలందరూ ఇంటికే పరిమితమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టినప్పటికీ భారీ వర్షాలు కారణంగా బస్సులలో ప్రయాణికుల రద్దీ సాధారణంగానే ఉంది. మండలంలోని ఆత్రేయపురం బండారు కాలనీ, వెలిచేరు ఎస్‌సి ఏరియా, వద్దిపర్రు తదితర గ్రామాలలో పల్లప్రాంతాలు నీట మునిగి ముంపునీరు ఎటు వెళ్లి దారి లేక రోడ్లపైనే ఉండిపోయింది. ముక్తేశ్వరం, అమలాపురం, గన్నవరం కాలువలకు సాగునీటిని పూర్తిస్థాయిలో నిలుపుదల చేయడంతో పంట పొలాల్లో వర్షపు నీటిని రైతులు వంటకాలులోకి మళ్లించుకుంటున్నారు.

ఆత్రేయపురం బండారి కాలనీలో రోడ్డుపై వర్షం నీరు

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆర్‌డిఒ పర్యటన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో రామచంద్రాపురం ఆర్‌డిఒ అఖిల మంగళవారం పర్యటించారు. గోదావరి వరద ఉధృతి నేపథ్యంలో కపిలేశ్వరపురం తాతపూడి కేదార్లంక గ్రామాల్లో వరద పరిస్థితిని ఆమె సమీక్షించారు. కేదార్లంక పుష్కరాలరేవు, కాజు వే బ్రిడ్జిని ఆమె పరిశీలించి ఎక్కడ పరిస్థితులను రెవెన్యూ, స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తొలుత కపిలేశ్వరపురం ఇసుక ర్యాంపును పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. స్టాక్ పాయింట్ నుంచి ఇసుక తరలింపుపై రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ జి.శ్రీనివాస్, ఎఒ బలుసు రవి, కేదార్లంక గ్రామ సర్పంచ్ వీధి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ వై నాగేశ్వరరావు, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కేదార్లంకలో వరద పరిస్థితిని తెలుసుకుంటున్న ఆర్‌డిఒ అఖిల

పొలాల మధ్య విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న తీగలు

విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న తీగలు

తొలగించాలని గ్రామస్తుల వినతి

ప్రజాశక్తి - అయినవిల్లి

మండల పరిధిలోని సిరిపల్లి నుంచి నేదునూరూ వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన పంట పొలాల మీదుగా అయినవిల్లి సబ్ స్టేషన్కు వెళ్లే హై పవర్ విద్యుత్ స్తంభాలకు వివిధ చెట్ల తీగలు దట్టంగా అల్లుకుని పెద్ద వృక్షాలతో దర్శనమి స్తున్నాయి ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అటువైపు వెళితే విద్యుత్ షాక్ గురయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు నిత్యం పశువులతో ఈ మార్గం గుండా పొలాల పక్కన పశువులు మేపుకునేవారు అధికంగా ఉంటారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వీటిని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జీతాల నిలుపుదలపై ఇఒపిఆర్‌డి విచారణ

ప్రజాశక్తి కథనానికి అధికారుల స్పందన

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రజాశక్తి దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన ఆటకెక్కిన పారిశుధ్యం కథనానికి అధికారులు స్పందించారు. గ్రామంలో పారిశుధ్య కార్మికులకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం, ఇచ్చిన జీతాలను గ్రామానికి చెందిన దామిశెట్టి గంగా పురుషోత్తం వద్ద ఉంచడం వంటి విషయాలపై మండల అభివృద్ధి అధికారి పి.పద్మజ్యోతి ఇఒపిఆర్‌డి సెలెక్ట్ రాజును విచారణకు పంపించారు. దీనిపై విచారణ నిర్వహించిన గ్రామ కార్యదర్శి మణికంఠను వివరణ కోరారు. మూడు నెలలుగా జీతాలు చెల్లించామని ఆ మొత్తాన్ని తీసుకురమ్మని పంచాయతీలో సొమ్ములు ఉంచడం సేఫ్టీ కాదని వాటిని దామిశెట్టి గంగా పురుషోత్తం వద్ద ఉంచామని వివరణ ఇచ్చారు. అయితే గ్రామపంచాయతీ కార్యాలయంలో విలువైన ఫైళ్లు కంప్యూటర్లు ఉండగా కేవలం సొమ్ములకు సేఫ్టీ కోసం వేరే వ్యక్తి వద్ద ఉంచడం అనేది ఎంతవరకు సమంజ సమని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. పారిశుధ్య కార్మికులు కష్టపడి పనిచేసిన జీతాలను తీసుకువెళ్లి వేరే చోట ఉంచడంపై పలువురు విమర్శిస్తున్నారు. అయితే ఈ విషయాన్ని ఆయన ఎంపిడిఒ దృష్టికి తీసుకువెళ్లారు దీనిపై ఎంపిడిఒ పద్మజ్యోతి మాట్లాడుతూ రెండు రోజుల్లోగా పారిశుధ్య కార్మికులకు ఇవ్వాల్సిన జీతాలు సెటిల్మెంట్ చేసి ఇస్తామని పారిశుధ్యం మెరుగుపరిచేందుకు చర్యలు చేపడతామని ప్రజాశక్తికి వివరించారు.

తోటపేట పంచాయతీ వద్ద విచారణ చేస్తున్న ఇపిఆర్‌డి సెలెట్ రాజు

తూతు మంత్రంగా విచారణ

విచారణాధికారిగా వచ్చిన ఇఒపిఆర్‌డి సెలెక్ట్ రాజు కనీసం పాత్రికేయులను కూడా పిలవకుండా విచారణ చేయడంపై పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికుల జీతాలను తీసుకువెళ్లి దామిశెట్టి గంగా పురుషోత్తం ఇంటి వద్ద ఉంచడం పైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పంచాయతీలో జరిగే అన్ని కార్యక్రమాలు పురుషోత్తం కనుసన్నల్లో సాగుతు న్నాయని జీతాలు ఇవ్వాలన్న బిల్లులు పెట్టాలన్న తీర్మానాలు చేయాలన్న అన్ని ఆయన చెప్పినట్టే జరు గుతుందన్న విషయాలకు ఈ సంఘటన ఒక ఉదాహరణ అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. వీలైనంత త్వరగా పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇచ్చి గ్రామంలో పరిశుభ్రతను పాటించేందుకు చర్యలు చేపట్టాలని తోటపేట గ్రామ ప్రజలు కోరుతున్నారు.

పిఎంఆర్ పుస్తకం ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఆలమూరు

ఎస్‌టియు ఆలమూరు మండల శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన పిఎంఆర్ పుస్తకాన్ని ఎంఇఒ బి.అప్పాజీ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతి, గ్రేడులు నమోదు చేసేందుకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. మండలంలో ఉపాధ్యాయులు అందరికీ అవసరమయ్యే ఈ పుస్తకాన్ని ఆకర్షణీయంగా ముద్రించి ఉచితంగా అంద జేస్తున్న ఎస్‌టియు మండల శాఖని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు మండల అధ్యక్షులు సలాది శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వాసా దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు కెఎస్ఎన్.మూర్తి, ఎం.రాజగోపాల్, జిఎస్.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాక్సినేషన్

ప్రజాశక్తి - అంబాజీపేట

మాచవరం సచివాలయం పరిధిలో బెహనా వారి అగ్రహారం, ఎంపిపి స్కూల్స్ ఐదవ తరగతిలో పదేళ్ల వయసు గల విద్యార్థులకు, తొండవరం ఎంపిపి, హైస్కూల్ విద్యార్థులకు, అంబాజీపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో మంగళవారం టిడి వ్యాక్సిన్ వేశామని పిహెచ్‌సి సిహెచ్ఒ బి.అప్పారావు తెలిపారు. ధనుర్వాతం, కంఠ సర్పి వ్యాధులు రాకుండా ఈ వ్యాక్సిన్ వేశామన్నారు.

దోమల నిర్మూలనకు చర్యలు

అదే విధంగా అంబాజీపేట పిహెచ్‌సి నందు వైద్యాధికారి డాక్టర్ కెఎన్.శ్రీనివాస్ అధ్యక్షతన డిఎంహెచ్ఒ ఆదేశాల ప్రకారం కడియం హేచరీస్ నుంచి గంబూషియా చేపలను తెప్పించామన్నారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా దోమలను లార్వాదశలో నిర్మూలించేందుకు చేపట్టే చర్యల్లో భాగంగా గంబూషియా చేపలు వినియోగిస్తారన్నారు. ఈ ప్రక్రియను హెల్త్ అసిస్టెంట్లు జెవిఎస్ఆర్.ప్రసాద్, మురళీలు పిహెచ్‌సి పరిధిలో దోమలు లార్వా ఉన్నచోట్ల ఈ చేపల వదులుతామన్నారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐ.పోలవరం: జిల్లా మలేరియ శాఖ అధికారి నక్కా వెంకటేశ్వరరావు ఆదేశాల ప్రకారం గుత్తెనదీవి, జి.వేమవరం, మురమళ్ల తదితర ప్రదేశాల్లో గంబూషియా చేపలను పంపిణీ చేశారు. సబ్ యూనిట్ అధికారి పి.రాజుకుమార్ ఆధ్వర్యంలో ఎదుర్లంక, పాతఇంజరం గ్రామ పంచాయితీ పరిధిలో మంగళవారం వీటిని పంపిణీ చేశారు. పాడైన మురుకు ఉన్న గుంటలు, బావిలో చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో బీర సత్యనారాయణ, పంచాయతీ సెక్రటరీ జి.కరుణ, ఆర్ వరప్రసాద్ హెల్త్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

ఎంపిపి స్కూల్లో టిడి వ్యాక్సిన్ వేస్తున్న హెల్త్ అసిస్టెంట్

బావి చెంతనే పశువుల మకాం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మంచినీటి బావి చెంతనే పశువుల మకాం ఏర్పాటు చేయడంతో వ్యాధులు ప్రబలే ప్రమాదముందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగర పంచాయతి పరిధిలోని 13వ వార్డు ప్రాంతమైన బొండాయి కోడు తుమూ సీతారామ పేటలో కాలనీ వాసులు ఏర్పాటు చేసుకున్న మంచినీటి బావి చెంతనే అదే కాలనికి చెందిన ఒక వ్యక్తి పశువుల మకాం ఏర్పాటు చేశాడు. దీంతో ఆ ప్రాంతమంతా పశువుల మలమూత్ర వ్యర్థాలతో దుర్వాసన వెలువడుతుందని, కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ కాలనీ వాసులు నిత్యం ఆ మంచినీటి బావిలోని నీటినే వినియోగిస్తుండటంతో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, తక్షణమే పశువుల మకాం ఆ ప్రాంతం నుండి యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. పశువుల మకాం ఏర్పాటు చేసిన, పశువుల యజమాని పై చర్యలు చేపడితే శ్రేయస్కరం అని కాలని వాసులు విజ్ఞప్తిచేస్తున్నారు.

ముమ్మిడివరం లో బావి వద్ద పశువుల మకాం



చంద్రకుమార్‌ను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

సేవా పురస్కార గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఇటీవల 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పాలగుమ్మి లో పార్ట్ టైం ఇనస్ట్రక్టర్ ఆర్ట్ ఎడ్యుకేషన్‌గా పని చేస్తున్న పోలిశెట్టి నరసింహ చంద్రకుమార్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్, జెసి టి.నిషాంతి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ సేవా పురస్కారాన్ని పొందారు. జిల్లా ఉత్తమ సేవా పురస్కారాన్ని పొందిన పోలిశెట్టి నరసింహ చంద్రకుమార్‌ని మంగళవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గుంట్రు వెంకటేశ్వరరావు, సీనియర్ ఉపాధ్యాయులు నూకల రాజబాబు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రకుమార్ మాట్లాడుతూ తాను ఎల్లప్పుడూ అవార్డులు తీసుకుంటూ ఉంటానని, జిల్లా కలెక్టర్‌తో అవార్డు తీసుకోవడం మొదటిసారని అన్నారు. తనను చూసి విద్యార్థులందరూ స్ఫూర్తి పొంది చదువులోనూ, ఆటల్లోనూ, చిత్రకళా పోటీల్లోనూ మంచి అవార్డులు తీసుకుంటూ పాఠశాలకు, ఊరికి, జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

పారిశుధ్య కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని తోటపేట ఎంపిటిసి సభ్యురాలు అల్లం నాగ సంధ్య డిమాండ్ చేశారు. ఆమె విలేకరులతో మంగళలవారం మాట్లాడుతూ రామచంద్రపురం మండలం లోని తోటపేట గ్రామంలో గత పది రోజులుగా పారిశుధ్య కార్మికులు విధులకు హాజరు కాకపోవడంతో గ్రామం అంతా చెత్త చెదరం పెరిగిపోయిందని అన్నారు. చెత్తా చెదారం కారంణంగా దోమలు, ఈగలు విపరీతంగా పెరిగాయన్నారు. ఈ కారణంగా దుర్వాసన వెదజల్లుతోందనిఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పారిశుధ్య కార్మికులకు మూడు నెలలకు జీతాలు చెల్లించాలని ఆమె అధికారులకు విజ్ఞప్తి చేశారు. గ్రామానికి చెందిన పెత్తందారుడు మంజూరైన నిధులు రూ.25 లక్షలు అభివద్ధి పనులు జరగకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకుని వెంటనే పారిశు ధ్య పనులు కొనసాగించాలని, కార్మికులకు జీతాలు చెల్లించాలని, కూటమి నాయకులు అభివద్ధి పనులకు చర్యలు చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

కార్టూ'నిజం'

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

అమలాపురంలో మంత్రి సుభాష్ ను సత్కరిస్తున్న ఫోటోగ్రాఫర్లు

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని మగళవారం ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ సృష్టికర్త డాగురె చిత్రపటాలకు ఫోటోగ్రాఫర్లు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

అమలాపురం: అమలాపురంలో ఫోటోగ్రఫీ డే వేడుకలు నిర్వహించారు. పాల్గొన్న మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు కట్టమూరి కృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, జనసేన నాయకులు అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకోనల తాతాజీ, టిడిపి నాయకులు మెట్ల రమణబాబు, ఆమ్డా చైర్మన్ సోంబాబు, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి వెంకట జయలక్ష్మి, అమలాపురం మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్ర మణి, టిడిపి నాయకులు దున్నాల దుర్గ, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ గీతా రమణ ఖాజా బాబు, కిమ్స్ శివ, ఉషా కిరణ్ రాజు బొంతు రవికుమార్, ఆల్ఫా కలర్ ల్యాబ్ అధినేత రాజు, ఇమేజ్ టెక్ కలర్ ల్యాబ్ బాలాజీ రాము, అమలాపురం ఫోటోగ్రాఫర్స్ యూనియన్ కార్యవర్గం పాల్గొన్నారు.

రామచంద్రపురం: కె.గంగవరం మండలంలో ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మం డలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కుందూరు పిహెచ్‌సిలో రోగులకు, భవిత కేంద్రంలో పిల్లలకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అధ్యక్షులు పలివెల శ్రీను బాబు, జిల్లా సభ్యులు అంబటి సుబ్రహ్మణ్యం, సీనియర్ ఫోటోగ్రాఫర్ కె.కనకరత్నం ప్రధాన కార్యదర్శి. మోర్త సంతోష్, ట్రజరర్ శీలం మణికంఠ, గౌరవ అధ్యక్షులు సత్తిబాబు, మండల ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

కొత్తపేట: ఫోటో,వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్తపేట మండలంలో ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కొత్తపేటలో ర్యాలీ చేశారు. యూనియన్ లో ఉన్న సీనియర్ ఫోటోగ్రాఫర్స్ కె.శివకు మార్,వై.ప్రభాకర్, కె.భాస్కర్, వై.శివకళ్యాణ కుమార్ తదితరులను సన్మానించారు. కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ గంధం పెద్దిరాజు, వైస్ ప్రెసిడెంట్ పి.శ్రీను, సెక్రటరీ డి.శ్రీను టెజరర్ వై. శివకళ్యాణ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో జిల్లా ఉపాధ్యక్షుడు చికురుమిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో లూయిస్ డాగురె జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ నలమాటి శివ, సెక్రటరి గుత్తాల చైతన్య కుమార్, ట్రెజరర్ దాసరి గౌతమ్ రెడ్డి, సీనియర్ ఫోటో గ్రాపర్ బాబీ, యోగి,ధర్మ తేజ, ఉదయ్,కిషోర్, మోజెస్, త్రిమూర్తులు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. విష్ణాలయం సెంటర్ లోనూ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు.

ఉప్పలగుప్తం: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని గొల్లవిల్లి భీమేశ్వర ఆడిటోరియంలో లూయిస్ ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వర అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ అయితా బత్తుల ఆనందరావు పాల్గొన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు, వికలాంగులకు దుప్పట్లను ఎంఎల్ఎ, నాయకులు అందజేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంఎల్ఎ ఆనందరావు, సర్పంచ్ జొన్నాడ శ్రీ దుర్గ, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఎంపిటిసి దోనిపాటి బాలమ్మ, మాజీ జడ్పిటిసి సభ్యుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దేశంశెట్టి లక్ష్మీ నారాయణ తదితరులను సత్కరించారు. కార్యక్రమం లో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు తహశీల్దార్ విఎస్. దివాకర్, ఎంపిడిఒ, భూపతిరాజు తులసికృష్ణ, ఇఒపిఆర్‌డి పిఆర్‌సి.రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో ఫొటోగ్రాఫర్ల దినోత్సవం

ఉప్పలగుప్తంలో పాల్గొన్న ఎంఎల్ఎ ఆనందరావు, నాయకులు

దోమల నిర్మూలనకు చర్యలు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దోమల సంతానోత్పత్తి నివారణ చర్యల్లో భాగంగా జిల్లాకు 2 లక్షల గంబూషియా చేపలను మత్స్యశాఖ కేటాయించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈనెల 20న ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చాంబర్లో వరల్డ్ మస్కిటో డే బ్యానర్ ను ఆవిష్కరించారు. ఆడ ఎనాఫిలస్ దోమ ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందని కనుగొన్న శాస్త్రవేత్త రోనాల్డ్ రాస్ చిత్ర పటానికి అన్ని పిహెచ్‌సిల్లో ఈ నెల 20న పూల మాలలు అలంకరించి నివాళులర్పిస్తారన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా మలేరియా నివారణ పట్ల ప్రజలందరికీ అవగాహ న కలుగజేయాలని ఆయన సూచించారు ఈదరపల్లి గ్రామంలో గంబూసియా చేపల విడుదల కార్యక్రమాన్ని లాంచనంగా డిఎంహెచ్ఒ ప్రారంభించారు .జిల్లాలోని 38 పిహెచ్‌సిల పరిధిలో గల 132 గ్రామాలలోని 289 ఆవాసాలలో 2 లక్షల గంబూషియా- చేప పిల్లలను విడుదల చేశారన్నారు. దోమల లార్వా లను నియంత్రించడానికి గంబూజియా చేపలను నీటి నిల్వ ఉన్న చోట్ల వదలడం అత్యంత ప్రభావవంతమైన పర్యా వరణ అనుకూల పద్ధతి అన్నారు. వీటిని మస్కిటో ఫిష్ అని కూడా అంటారన్నారు. ఇవి దోమల లార్వాలను, ప్యూపాలను తింటూ దోమల సంతానో త్పత్తిని నిరోధిస్తా యన్నారు. దోమల లార్వా శ్వాస తీసుకోవడా నికి నీటి ఉపరితలంపైకి వస్తుందనీ. ఆ సమయంలో గంబూషియా చేపలు వాటిని వేగంగా తినేస్తాయ న్నారు. గంబూజియా చేపలు నిల్వ ఉన్న నీటిలో, చెరువులలో, కొలనులలో, కాలువలలో గుంతలలో కూడా సులభంగా జీవించ గలవన్నారు. ఈ చేపలు నీటిలోని ఉష్ణోగ్రత మా ర్పులను కూడా తట్టు కోగలవన్నారు. దోమల వల్ల వచ్చే మలేరియా, డెంగీ, ఫైలేరియా వంటి వ్యాధు లను నివారిం చడంలో ఈ చేపలు చాలా ఉపయోగప డతాయ న్నారు రసాయ నాలతో కూడిన స్ప్రేలు లేదా ఫాగింగ్ కంటే ఇది ఖర్చు తక్కువ పర్యావ రణానికి కూడా మంచిద న్నారు. సహజ జలవనరుల లో కంటే, నీరు బయటకు పోని నిల్వ ఉన్న ప్రదేశాల లో వదలడానికి అనుకూలమన్నారు ఉదాహరణకు, అలంకరణ కొలనులు, నీటి ట్యాంకులు, నిరుపయోగంగా ఉన్న స్విమ్మింగ్ పూల్స్ లేదా ఇంట్లో చిన్న నీటి తొట్టెలలో వదలాలని. వీటిని నదులు లేదా ప్రవహించే కాలువల్లో వదలకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్.నిర్మల కుమారి, ఎఫ్‌డిఒ గోపాలరావు, మలేరియా అధికారి ఎన్.వెంకటేశ్వరరావు, సబ్ యూనిట్ ఆఫీసర్లు రాజకుమార్, రాజబాబు, ఆదినారాయణ, వెంకటే శ్వరరావు బిషప్ ఎన్‌వి.రామారావు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గొల్లవిల్లి చెరువులో గంబూషియా చేపలు వదులుతున్న సర్పంచ్ శ్రీదుర్గ, సిబ్బంది

వరల్డ్ మస్కిటో డే పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైద్యాధికారులు

ఉప్పలగుప్తం: మలేరియా, డెంగీ రోగాలను కలగజేసే దోమల లార్వాను గంబూషియా చేపలు తినడం ద్వారా నియంత్రించవచ్చని ఉప్పలగుప్తం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎల్.నాగార్జున తెలిపారు. మంగళవారం గొల్లవిల్లిలో సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ, పిహెచ్‌సి సిబ్బంది కలిసి నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలోనూ చెరువులలోను గంబూషియా చేపలను వదిలారు. కార్యక్రమంలో పిహెచ్ సి సిహెచ్ఒ ఎం.విజయలక్ష్మి,హెల్త్ సూపర్‌వైజర్ జి.కమల, సిబ్బంది డి.నాగేశ్వరరావు, జెవివి.సత్యనా రాయణ, ఎఎన్ఎం రాధ, చైతన్య,ఆశా వర్కర్లు డి.పార్వతి,డి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ద్వారపూడిలో యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి - మండపేట

చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన ద్వారపూడి గ్రామంలో చోటుచేసుకుంది. మండపేట రూరల్ సీఐ దొరరాజు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం కొండపేట మండలం ద్వారపూడి గ్రామం శ్మశాన వాటిక వెనక ఉన్న చెట్టుకి ఒక వ్యక్తి ఉరి వేసుకుని చనిపోయిన విషయాన్ని స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. సిఐ దొరరాజు, ఎస్ఐ వి.కిషోర్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తులో భాగంగా విఆర్ఒ, కుటుంబ సభ్యుల సమక్షంలో మృతుని జేబులు పరిశీలించారు. అందులో ఒక చిన్న పుస్తకం లభించిందని దీనిలో నా మరణానికి కారణం నేనే అని, నా బైక్ అయ్యప్ప స్వామి గుడి దగ్గర ఉంది అని రాసి ఉందని పోలీసులు తెలిపారు. కాగా మృతుడు రాయవరం మండలం మాచవరంకు చెందిన మల్లేశ్వరపు వెంకట్రావుగా గుర్తించామన్నారు. అయితే ఇతనికి ఏడిదకు చెందిన యువతితో వివాహమైందని కుమార్తె, కుమారుడు ఉన్నారన్నారు. గత రెండు నెలలుగా పిల్లలతో భార్య ఏడిద గ్రామంలోని వేరేగా నివసిస్తున్నదని, దంపతుల మధ్య మనస్పర్థలు ఉండడంతో పాటు ఆర్థిక సమస్యలతో కూడా వెంకట్రావు ఇబ్బంది పడుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. అందువలన మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని సిఐ తెలిపారు. గుడి దగ్గర బైక్ ని స్వాధీనం చేసుకొని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని సిఐ తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం గ్రామంలోని చిన్న వంతెన సమీపంలో మంగళవారం ప్రధాన పంట కాలవలో గుర్తు తెలియని మతదేహం లభ్యమయ్యింది. సుమారు 50 నుంచి 55 సంవత్సరాల గల పురుషుడు మృతదేహాన్ని పైకి తీసి శవ పంచనామా చేశారు. అనంతరం మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు అంగర ఎస్ఐ హరీష్ కుమార్ తెలిపారు. స్థానిక విఆర్ఒ సాకా సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తాళం పగలగొట్టి షాపులో చోరీ

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక విఘ్నేశ్వర థియేటర్ సమీపంలోని ఆర్ఎల్ గిఫ్ట్ షాప్ తాళం పగలగొట్టి దుండగులు సోమవారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. బాధితుడు నాళం శ్రీను అందించిన వివరాల ప్రకారం..మంగళవారం ఉదయం షాపు తెరిచేందుకు వెళ్లగా షాపు తాళాలు పగలు కొట్టి ఉన్నట్లు గుర్తించానని అన్నారు. షాపులో ఉన్న రూ.12 వేలు, ముఖ్యమైన సామాన్లు చోరీకి గురైనట్లు తెలిపారు. పోలీసులు షాపును పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చీటింగ్ కేసు నమోదు

ప్రజాశక్తి - తుని

అధిక వడ్డీ, తక్కువ ధరకే బంగారాన్ని ఇస్తానని ప్రజలను మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సిఐ ఎం.గీతరామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని సత్యవరం గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, అతని కుటుంబ సభ్యులు తుని పట్టణంలో గత కొంతకాలంగా శ్రీ శ్రీనివాస బంగారపు షాపు ఏర్పాటు చేసి క్రయ, విక్రయాలు సాగిస్తున్నారు. అతని కుటుంబ సభ్యులు ఇటీవల కాలంలో తుని, కోటనందూరు, ఇతర మండలాల్లో వారి ఖాతాదారుల వద్ద అధిక వడ్డీలు, బంగారం తక్కువ ధరకు ఇస్తామని ఆశ చూపించి అనేక మంది నుంచి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేశారు. ప్రస్తుతం బంగారు షాపు మూత వేసి ఉండడంతో షాప్ యజమానులకు, వారి కుటుంబ సభ్యులకు బాధితులు ఫోన్ చేసినప్పటికీ ఎత్తకపోవడంతో తాము మోసపోయామని తెలుసుకొని సుమారు 20 నుంచి మంది బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కడియం

కడియం చైతన్య నగర్ రైల్వే గేట్ సమీపంలో కడియం నుంచి జేగురుపాడు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్ ప్రక్కన గల పొదల్లో సుమారు 40 ఏళ్ల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు కడియం సిఐ ఎ.వెంకటేశ్వరరావు తెలిపారు. మృతుని శరీరంపై నీలం రంగు ప్యాంటు ఉందన్నారు. మృతుడు రెండు రోజుల క్రితం ఈ ప్రాంతంలో మతి స్థిమితం లేకుండా తిరిగినట్లు స్థానికులు చెప్పారన్నారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. మృతుని ఆచూకీ తెలిసినవారు కడియం పోలీస్ స్టేషన్ సిఐ 94407 96587, ఎస్ఐ 93477 05890 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

జనధన్ ఖాతాల ద్వారానే పథకాలు

ప్రజాశక్తి - జగ్గంపేట

పిఎం జనధన్ యోజన సేవింగ్స్ ఖాతాల ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నట్లు ఎస్‌బిఐ జిఎం హేమంత్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని మల్లిపాక పంచాయతీ కార్యాలయం వద్ద ఎస్‌బిఐ ఆధ్వర్యంలో సాచురేషన్ అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాలు ఉన్న వారు వాటిని రన్ చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలు, ఆర్థిక కార్యక్రమాలు, సైబర్ సెక్యూరిటీపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మల్లిపాక, గుర్రంపాలెం సర్పంచ్‌లు జగతం ఆనందరావు, చీపురుపల్లి లక్ష్మీ, ఎంపిడిఒ ఎవిఎస్.చంద్రశేఖర్, డిప్యూటీ తహశీల్దార్ పార్థసారథిలను ఎస్‌బిఐ అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో తుని రీజినల్ మేనేజర్ ప్రసాద్‌రావు, ఎజిఎం శ్రీధర్ పాల్గొన్నారు.

ఎంఎల్ఎను కలిసి త్రిసభ్య కమిటీ

బిక్కవోలు : బిక్కవోలు సొసైటీ చైర్మన్‌గా నిమితులైన పాలచర్ల శివప్రసాద్‌చౌదరి(చిట్టిబాబు చౌదరి), సభ్యులు కేతా రామకృష్ణ, పోసిన దుర్గాప్రసాద్ మంగళవారం అనపర్తి ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్‌టికె ప్రభుత్వ లక్ష్యాల మేరకు రైతులకు సేవలు అందించాలని వారికి సూచించారు. వారి వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఎంఎల్ఎ

ప్రజాశక్తి - అంబాజీపేట

బాధిత కుటుంబానికి అండగా పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ నిలిచారు. మండలంలోని గంగలకుర్రు గ్రామానికి చెందిన గర్భిణి సొంగ ప్రణీత (బేబీ) కొద్ది నెలల క్రితం అనారోగ్యంతో కోమాలోకి వెళ్లారు. కోమాలో ఉండగా ఎనిమిదవ నెలలో ఆమెకు అత్యవసర శస్త్రచికిత్స జరిగింది. ఆపరేషన్ ద్వారా జన్మించిన శిశువు పరిస్థితి సరిగా లేకపోవడంతో ఇంటెన్సివ్ కేర్‌లో ఉంచారు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. తాను స్వయంగా సిఎంకు లేఖ రాస్తానని భరోసా ఇచ్చారు. సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఎంఎల్ఎ గిడ్డి రూ.2 లక్షలు మంజూరు చేయించారు.

పుష్కరాల ఏర్పాట్లపై ఎంఎల్ఎ సమీక్ష

ప్రజాశక్తి - కొత్తపేట

గోదావరి పుష్కరాలు 2027కు సంబంధించి చేపట్టాల్సిన పనులపై వాడపాలెం ఎంఎల్ఎ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఎంఎల్ఎ బండారు మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో నీటిపారుదల శాఖ ఇఇ జి.శ్రీనివాస్, పిఆర్ ఇఇ పి.రామకృష్ణారెడ్డి, ఆర్అండ్‌బి ఇఇ బి.రాము, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ సిహెచ్‌ఎన్‌వి.కృష్ణారెడ్డి, ఎలక్ట్రికల్ ఇఇ రాంబాబు పాల్గొన్నారు. పుష్కర ఘాట్ల నిర్మాణం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు, మరుగుదొడ్ల సౌకర్యాలు ఏర్పాటు, విద్యుత్ లైన్లు, అప్రోచ్ రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఎంఎల్ఎ వారికి సూచించారు. పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టాల్సిన పనులపై ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఆదేశించారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బండారు

రెండు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం భట్లపాలిక, మసకపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ సమతుల్య ఎరువులు సిఫార్సు మేరకు వాడకం ద్వారా మేలైన దిగుబడులు పొందవచ్చన్నారు. అలాగే రైతులందరూ సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించి ఖరీఫ్-2025 ఈ-పంట నమోదు చేయించుకోవాలి అని కోరారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ డివిజన్ ట్రైనర్ బాబూరావు మాట్లాడుతూ చీడపీడలు నివారణ కొరకు కషాయాల వాడకం ద్వారా ఆరోగ్యాన్ని నిచ్చే పంట పండించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మసకపల్లి సొసైటీ ఛైర్మన్ గెడ్డం పల్లపురావు, విఎఎ రాజ్ కుమార్, విహెచ్ఎ సత్యవేణి , రైతులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

ఎస్‌సి కార్పొరేషన్ ఛైర్మన్ పర్యటనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ ఛైర్మన్ పెదపూడి విజయ కుమార్ పర్యటనను విజయవంతం చేయాలని ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఎస్‌సి కార్పొరేషన్ ఛైర్మన్‌గా భాద్యతలు చేపట్టిన విజయ కుమార్ బుధవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కు తొలిసారిగా విచ్చేస్తున్నారని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా ఇదరపల్లి లోని అమలాపురం మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలు నందు ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్లు, ఎస్‌సి ప్రజా ప్రతినిధులతో (స్టేక్ హోల్డర్స్) సమావేశంలో కార్పొరేషన్ ద్వారా అమలవుతున్న పలు సంక్షేమ పథకాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తారన్నారు. ప్రజల నుంచి సలహాలు సూచనల తో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి ఎస్‌సి సంఘాల హాజరుకావాలని కోరారు.

కేంద్ర మంత్రిని కలిసిన అధికారులు

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి పీచు బొమ్మలు, కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమ లను అభివృద్ధి చేయడానికి సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శోభా కారండియాజ్‌ను రాష్ట్ర అధికారులు కలిశారు.. వారు మంగళవారం తెలిపిన వివరాలు ఇవి.. కోనసీమ ప్రాంతంలో క్వాయిర్ పరిశ్రమల అభివృద్ధి కొరకు చేతిపనుల కార్యకలాపాల అభివద్ధికి మద్దతు ఇచ్చే కొత్త శిక్షణలు, క్వాయిర్ షోరూమ్, సిఎఫ్‌సి కేంద్రం ద్వారా మార్కెటింగ్ మద్దతు గురించి చర్చించామని అధికారులు తెలిపారు. క్వాయిర్ విషయాలపై వెంటనే స్పందించి కాయిర్ సంబంధించిన అధికారి అడిషనల్ ఇంచార్జ్ అరుణ్‌కు ఫోన్ చేసి మంత్రి వెంటనే చెప్పడం, మమ్మల్ని వెళ్లి వెంటనే కలవమని చెప్పారన్నారు. తాము క్వాయిర్ అడిషనల్ ఇంచార్జ్ అరుణ్‌ను కలవడం క్వాయిర్ సంబంధించిన పలు రకాల విషయాలపై చర్చించామన్నారు. కార్యక్రమంలో అల్లు దుర్గ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ఆరు పరీక్షా కేంద్రాల్లో న్యాయ విభాగం నియామక పరీక్షలు

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జ్యుడీషియల్ జిల్లాలలో స్టెనోగ్రాఫర్ గ్రేడ్%-III, జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్, ఫీల్డ్ అసిస్టెంట్, ఎగ్జామినర్, కాపీయిస్ట్, డ్రైవర్, రికార్డ్ అసిస్టెంట్, ప్రాసెస్ సర్వర్ మరియు ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల నియామక కంప్యూటర్ ఆధార పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు 20.08.2025 నుంచి 24.08.2025 వరకు జిల్లాలోని ఆరు పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాల్ టికెట్ డౌన్‌లోడ్ సమస్యల కోసం హెల్ప్‌డెస్క్ ఫోన్: 0863-2372752, ఇమెయిల్: help desk-hc.ap.@alj.gov.inను సంప్రదించ వచ్చన్నారు.

శ్రీ సంఘమిత్ర విద్యార్థులకు టీకాలు

ప్రజాశక్తి-నల్లజర్ల

మండలంలోని దూబచర్ల గ్రామంలోని శ్రీ సంఘమిత్ర విద్యాలయంలో విద్యార్థులకు ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు మంగళవారం ప్రత్యేక టీకా కార్యక్రమం నిర్వహించారు. దూబచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ ఆధ్వర్యంలో టిడి-10 టీకాలు వేశారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ, వ్యాక్సినేషన్ ప్రాముఖ్యతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం సుబ్బలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి షేక్ జరీనా, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణ తప్పనిసరి

ప్రజాశక్తి - మండపేట

ప్రతీ ఒక్క ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మండపేట రూరల్ సిఐ పి.దొరరాజు అన్నారు. మంగళవారం మండపేట మండలం ద్వారపూడి జెడ్.మేడపాడు సెంటర్ వద్ద వాహనదారులకు హెల్మెట్ ధరించడంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల బారిన పడిన ప్రాణాలను కాపాడుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ వి.కిషోర్, రూరల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పాస్ పోర్ట్ పోయినది

తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం వెంకటరాయపురం కాకరపర్రు గ్రామానికి చెందిన పంపన శ్రీరామ దుర్గ వర ప్రసాద్ పాస్ పోర్ట్ **నెం. S 1607868** తీసుకుని పెరవలి జిరాక్స్ నిమిత్తం వెళ్తుండగా మార్గ మధ్యలో పడిపోయింది దొరికిన వారు క్రింది అడ్రస్ కు అందజేయగలరు

పంపన శ్రీరామ దుర్గ వర ప్రసాద్
S/o సీతారాముడు
డోర్ నెం-2-73/2
వెంకటరాయపురం, కాకరపర్రు
పెరవలి మండలం-534331
తూర్పుగోదావరి జిల్లా
పోన్ నెం-9493713288

ప్రకటన

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS.No.321/2009

Pulapa Sunitha D/o.Sreenivas, R/o. Pochavaram, Tallapudi Mandal, E.G.Dt. ...వాది
Pulapa Sreenivas and Others ...ప్రతివాదులు
D7. Vakkantula Suvarna Ratnam, D/o.Narendra , H/o.Rulla Subba Rao, Kumaradevam, Vovvuru Mandal.
D8. Vakkantula Mery Ratnam, D/o. Narendra , H/o. Rulla Subba Rao, Kumaradevam, Kovvuru Mandal.
D9. Vakkantula Sharoon Ratnam, D/o.Narendra, H/o. Rulla Subba Rao, Kumaradevam, Kovvuru Mandal.

వాయిదా తేది. 25-08-2025

పై నెంబరు దావాలోని 7 టు 9 ప్రతివాద్లు అయిన మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారాను మరియు రిజిష్టర్డు పోస్టు ద్వారాన దావా సమనులు పంపినాము. వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదిన ఉదయం **గం॥10.30ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు ఆక్షేపణలు ఏమైన ఉన్నచో తెలియపరచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

K.S.RAGHAVULU
Advocae
13-11-14/6,Kovvur,W.G.Dt.
Cell.9441116118

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం XI అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

O.P.No.298/2024

Between:
సిరిపాటి యోసెబు ...పిటీషనర్
Vs
సిరిపాటి మణి వగైరా ...రెస్పాండెంట్స్
2nd Respondent:
దరమ్ జాన్ @ జాన్‌రెడ్డి, S/o.సత్తిపాడు, వయస్సు 30, తిమ్మరాజుపాలెం, నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా.

పై నెంబరు గ్రంథంలో 2వ రెస్పాండెంట్ అయిన దరమ్ జాన్ @ జాన్‌రెడ్డి, S/o.సత్తిపండు, తిమ్మరాజుపాలెం, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా కోర్టు నుండి ఎన్నిసార్లు సమన్లు పంపినా తీసుకోనందున శ్రీకోర్టు వారు పత్రికా ప్రకటన ద్వారా సమన్లు అమలు నిమిత్తం ఆర్డరు వేసినందున ఈ ప్రకటన ఇవ్వడమైనది. కావున సదరు రెండవ రెస్పాండెంట్ ది.25-08-2025 తేదీన ఉదయం 10-30 ని॥లకు శ్రీకోర్టు వారి ఎదుట స్వయంగా కాని న్యాయవాది ద్వారా కాని హాజరై తమ ఆక్షేపణలు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము. లేనియెడల పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

గన్నమని వీరవెంకట కృష్ణారావు
తాడేపల్లిగూడెం పిటీషనర్ తరపు అడ్వకేట్
తేది.18-08-2025 సెల్: 9441043969

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

C.I.P.No.17/2025

Between:-
తడాలా వీర వెంకట సత్యనారాయణ ...పిటీషనర్
మరియు
1. గుండాబత్తుల ఈశ్వర రావు, S/o.నాయుడు, హిందూ, బిజినెస్, వయసు46సంవత్సరాలు, D.No.1-4-41/2, దుడ్డువారి అగ్రహారం, అమలాపురం-533201.
2. గుండాబత్తుల శ్రీనివాస రావు, S/o.నాయుడు, హిందూ, బిజినెస్, వయసు46సంవత్సరాలు, D.No.11-1-3, వానపల్లి స్ట్రీట్, అమలాపురం-533201 ...రెస్పాండెంట్స్

ఇందలి పిటిషనర్ ఐన తడాలా వీర వెంకట సత్యనారాయణ గారి బాకీ దారు అయిన 1వ రెస్పాండెంట్ గుండాబత్తుల ఈశ్వర రావు, 2వ రెస్పాండెంట్ ఐన గుండాబత్తుల శ్రీనివాసరావు తో లాలూచీ గా బాకీ దారు తాలూకు అమలాపురం మున్సిపాలిటీ చెందిన అమలాపురం గ్రామం తాలూకా సావరం రోడ్ నుంచి మెయిన్ రోడ్ ఏరియాకు చెందిన ఏడిద చక్రధర్ నగర్ కు చెందిన **Z Dry, R.S.No.384-4** లో ఉత్తరం వైపు 170Sq.yds.కలిసి వున్న డాబా **నెం.1-4-14/2** గల ఇంటిని 2వ రెస్పాండెంట్ పేరున క్రియ దస్తావేజు సృష్టించినందున సదరు దస్తావేజు అమల జరగ నేరదు. అట్టి చర్య వల్ల 1,2 రెస్పాండెంట్స్ దివాళా కోరులుగా నిర్ధారణ చేయుచు, సదరు దస్తావేజు తాలూకు ఆస్తిని అఫీషియల్ రిసీవర్ గారికి అప్పగించి నిజమైన బాకీ దారులు అందరికీ అందుబాటులో ఉందామని కోరుతూ పై కోర్టులో పిటీషన్ దాఖలు చేయబడినందున ఇందుకు ఇంకను బాకీ దారులు వున్నాను, ఇందుకు ఆక్షేపణలు వున్నాను ఇవి **4-9-2025న** ఉదయం **గం॥10.30ని॥లకు** పై కోర్టుకు హాజరు ఐయ్యి తెలుపుకొనవలసినదిగా యావన్మందికి ఈ ప్రకటన మూలంగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం తెలియ చేయడంఐనది.

డి.వి.వి.ఎస్.మూర్తి(బాబీ)
పిటీషనర్ తరపు అడ్వకేట్
సెల్.9848344577

IN THE COURT OF THE III ADLL DISTRICT JUDGE : KAKINADA

A.S. 58/2025

Between:
Canara Bank, Nagamalli thota Branch, Kakinada,Rep.,byits Authorized Attorney, Jaleem Jeevan Raj. ...Appellant
and
Pumbala Reshma ...Respondent

Pumbala Reshma,
W/o. Srinivasa Rao, D.No. 85-1-7, I.T.I. Srinagar, Morampudi, Rajahmundry.

In the above matter the appellant filed this appeal against you. The Hon'ble Court pleased to order notice to you for appearance either personally or through Advocate **on 12-11-2025 at 10.30 A.M.** Otherwise the matter will be disposed off in you absence.

G.S.M.N. SWAMY, B.Com, B.L.,
G.A.S.S. JYOTHI, B.L.,
Advocates, #8-24-6, BF-1, Gandhi Nagar, KAKINADA - 4. Cell: 9866191397

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన) వారి కోర్టులో

DEBTOR I.P. No. 16/2025

Between:-
Sri Akshaya Jewelers & Finance, Cheyyeru, Katrenikona Mandal, Prop: Saladi Veeravenkata Satya bhaskara Subrahmanya Sivaji, S/o Gopala Rao, Sattemmatalli Garden Shop, Ch Gunnepalli, Mummidivaram Mandal ...Petitioner
Vs
1. Sivarama Silvers, Prop: Nallamilli Sriharsha S/o.not known, Nallamandu Street, Gandhi Center. Rajamahendravaram, Rajamahendravaram JCJ, EG Dt. Mobile No 9966973973.
2. Sait Jeevan Chand, S/o not known, Beside Sarada Convent. Machiraju Street, Amalapuram - 533 201, Amalapuram JCJ. Mobile No 9441238601
3. Bhavani Gold & Jewelers Prop Prajapathi Ramesh, S/o. not known. D No 31-9-9, Kalahasthi Complex KVR Swami Road, Gandhi Statue back side, Nallamandu lane, Rajamahendravaram JCJ, E G Dt Mobile No 8099899509
4. Yalamarthi Umamaheswararao, S/o not known. Hindu, Age 80 years. Machiraju Street. Amalapuram - 533 201, Amalapuram JCJ. Office Address: Vinayaka Byankars, Beside Ambika Jewelers, Main Raod, Amalapuram - 533 201, Amalapuram JCJ Mobile No 9441045935
5. Balasadi Kasubabu, S/o Dharama Rao, Hindu, Age 40 years. Kothapalem (Molletimoga), Katrenikona Mandal, Mummidivaram JCJ. Mobile No 9542492261
6. Dhanalakshmi Jewelers, Prop Sait Sanjay Jain, S/o not known, age 48 years, Prop Dhanalakshmi Gold, Gold Market, Amalapuram-533 201, Amalapuram JCJ Mobile No 9676223455
7. Galidevara Narasimhamurty @ Bullayya, S/o Arjunudu, Hindu, Age 38 years, Kaluvagattu, Ch Gunnepalli, Mummidivaram Md. Mummidivaram JCJ. Mobile No 9494567772
8. Galidevara Veeravenkata Satyanarayana, S/o Malleswara Rao, Hindu, Age 50 years, Kaluvagattu, Ch Gunnepalli, Mummidivaram Mummidivaram JCJ. Mobile No 9951131744.
9. Rambala Murali, S/o Venkateswara Rao, Hindu, Age30years, Chinagadavilli Road, Uppudi, Katreni kona Mandal, Mummidivaram JCJ. Mobile No 7598494473.
10. Kankatala Sai @ Pattila Sai, S/o Samba Murthy, Hindu, Age 40 years, Back of Godavari Furniture, Main Road, Kothapeta, Kothapeta JCJ. Mobile No 9849267888
11. Saladi Sathiraju, S/o Sriramamurthy, Hindu. Age 45 years, Uppudi, Katrenikona Mandal, Mummidivaram JCJ.
12. Kunapureddy Venkata Suryanarayana, S/o Narayana, Hindu, age 70 years, Rtd. R I, T. Kothapalli, i Polavaram Mandal, Mummidivaram JCJ. Mobile No 9581237789.
13. Jagata Kumari, W/o Govinda Rao, Hindu, Age 50 years, Hindu, age 70 years, Kaluvagattu, Ch Gunnepalli, Mummidivaram Mandal, Mummidivaram JCJ.
14. Vinayaka Fancy, Prop: Bokka Srinivas, S/o not known, Hindu, age 28 years, Opp; Grama Panchayat, Main Raod, Katrenikona village and Mandal, Mummidivaram JCJ.
15. Grandhi Ramesh, S/o Satyanarayana Murthy, Hindu, Age 45 years, Main Road, Near SBI, Katrenikona village and Mandal, Mummidivaram JCJ
16. Bongiri Srinivas. S/o not known, Hindu, Age 45 years, Machiraju Street, Opp Ratibadi, Amalapuram - 533 201, Amalapuram JCJ, Mobile No 9652441246.
17. Ashapuri Shop, Prop: Mahipal Jain, S/o, not known, Hindu, Age 50 years. Court Street, Narasapuram, WG Dt.
18. Swastik Jewelers, Prop: Sait Aniljain, S/o not known, Hindu, Age 40 years, DNo 5-604, Upstairs Shop No 2, Court Street, Narasapuram, W.G.Dt. Mobile No 9299944007
19. Siva Sakthi Jewelers, prop: Kalyan Singh Dora. S/o not known, Hindu, age 50 years,, Near Vinayaka Temple, Market Street, Amalapuram, Amalapuram JCJ.
20. Murupuri Lakshmi, W/o Veereswara Rao, Hindu, age 50 years, Besides SBI, Cheyyeru, Katrenikona Mandal, Mummidivaram JCJ
21. Guddati Srinivasa Rao @ Abbulu, S/o Narayana Murthy, Hindu, age 45 years, Lankatallemma Gudi, Gedelanka, Mummidivaram Mandal Mummidivaram JCJ.
22. Pedamallu Satyanarayana @ Jemindar, S/o Not Known, Hindu, Age 70 years, Pasarlapudi Lanka, Mamidikuduru Mandal, Razole JCJ ...Respondents

ఇందలి పిటీషనర్ ఐన శ్రీ అక్షయ జ్యూవలరీ & ఫైనాన్స్, చెయ్యేరు ప్రొప్రైటర్ సలాది వీర వెంకట సత్య భాస్కర సుబ్రహ్మణ్యం శివాజి, ఇందలి రెస్పాండెంట్స్ **1to 22 లకు** ఇవ్వాల్సిన బాకీ తీర్చ గలిగే స్తోమత లేదు అని, తనను దివాళా కోరుగా నిర్ధారణ చేయించమని కోరుచు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున, ఇందుకు రెస్పాండెంట్స్‌గా చూపిన వ్యక్తులు కాక ఇంకనూ ఎవరికైనను ఆక్షేపణలు గాని క్లెయిమ్స్ గాని ఉన్నయెడల ఇవి **ది.04-09-2025న** ఉదయం **10.30ని॥లకు** పై కోర్టులో హాజరు ఐయి తెలుపుకొనవలసినదిగా యావన్మంది ప్రజానీకానికి శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పబ్లిక్ నోటీసు ఈ ప్రకటన మూలముగా తెలియజేయడమైనది.

డి.వి.వి.ఎస్.మూర్తి (బాబీ)
పిటీషనర్ తరపు అడ్వకేట్,
అమలాపురం
అమలాపురం
14-08-2025
సెల్.9848344577

జనరల్ నోటీసు

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.P.No.13/2025

Between-
శ్రీఖాకోళపు రామసుబ్రహ్మణ్యం,తండ్రి: రాజారావు, వయస్సు 47 సం.లు, హిందూ, వ్యాపారం, ఫ్లాట్ నెం. 103, తిరుమల సాయి నిలయం, నరసయ్య అగ్రహారం,భీమవరం-1, ప.గో.జిల్లా. ...పిటీషనరు
అండ్
1) యెందూరి నాగేశ్వరరావు, తండ్రి: సత్యనారాయణ మూర్తి, వయస్సు 65సం.లు, హిందూ, వ్యాపారం, డోర్ నెం.3-2-3/1, బ్యాంక్ వీధి, కూచిమంచి అగ్రహారం, అమలాపురం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
2) పెంజెర్ల నగేష్, తండ్రి: రంగారావు, వయస్సు 43 సం.లు, హిందూ, వ్యాపారం, డోర్ నెం.5-2-47/15, గొల్లగూడెం ఏరియా, అమలాపురం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
3) పెంజెర్ల ఫణీంద్రకుమార్, తండ్రి: రంగారావు, వయస్సు 43 సం.లు, హిందూ, వ్యాపారం, డోర్ నెం.5-2-47/15, గొల్లగూడెం ఏరియా, అమలాపురం, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...రెస్పాండెంట్స్

పై నెంబరులో 1వ రెస్పాండెంట్‌ను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయించమని, 2వ రెస్పాండెంట్ పేరున 1వ రెస్పాండెంట్ ది.17-05-2025వ సం. తేదీన వ్రాయించి అమలాపురం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో దస్తావేజు నెం.4500/2025గా రిజిష్టర్ కాబడిన క్రయదస్తావేజును మరియు 3వ రెస్పాండెంట్ పేరున 1వ రెస్పాండెంట్ ది.17-05-2025వ సం. తేదీన వ్రాయించి అమలాపురం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో దస్తావేజు నెం.4505/2025గా రిజిష్టర్ కాబడిన క్రయదస్తావేజును రద్దు చేయించమని, క్రయదస్తావేజుల షెడ్యూలు ఆస్తిని రిసీవర్‌కు అప్పగించి, వేలం వేయించగా వచ్చిన మొత్తమును 1వ రెస్పాండెంట్ ఋణదాతలకు పంచమని మరియు ఇతర పరిహారములు కోరుచూ పిటీషనరు ఇన్సాల్వెన్సీ పిటీషను దాఖలు చేసినారు. కావున సదరు పిటీషనుపై ఎవ్వరికైననూ ఏమైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టువారి ఎదుట ది.25-08-2025వ సం. తేదీన ఉదయం 10-30గం.లకు స్వయముగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై తెలియపర్చుకొనవలెను. లేనిచో పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

ప్రాపర్టీ నెం.1: దస్తావేజు నెం.4500/2025రు రీత్యా 2వ రెస్పాండెంట్‌కు 1వ రెస్పాండెంట్ దఖలు పరచిన ఆస్తి వివరం

1వ ప్రతి:- డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం యస్.ఆర్.ఒ, అమలాపురం మండలం, అమలాపురం గ్రామం తాలూకు రి.స.నెం.411/1ఎ,బిరులలో చ.గ.56.58ల స్థలము యిందలి డోర్ నెం.5-2-131/25డిరు గల డాబా కొట్టుకు హద్దులు.
తూర్పు:- జాయింటు గోడ-41 అడుగుల 10 అంగుళాలు
దక్షిణం:- మున్సిపల్ సిమెంట్ రోడ్-12 అడుగుల 2 అంగుళాలు
పడమర:- జాయింటు గోడ-41 అడుగుల 10 అంగుళాలు
ఉత్తరం:- దిగువ 2వ ప్రతి-12 అడుగుల 2 అంగుళాలు
2వ ప్రతి:- డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం యస్.ఆర్.ఒ, అమలాపురం మండలం, అమలాపురం గ్రామం తాలూకు రి.స.నెం.411/1ఎ, బి రులలో చ.గ.18.71ల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు.
తూర్పు:- జాయింటు గోడ-13 అడుగుల 9 అంగుళాలు
దక్షిణం:- పై 1వ ప్రతి-12 అడుగుల 2 అంగుళాలు
పడమర:- యెందూరి వెంకటాచలం గారి స్థలం-13 అడుగుల 9 అంగుళాలు
ఉత్తరం:- దిగువ 3వ ప్రతి-12 అడుగుల 2 అంగుళాలు
3వ ప్రతి:- డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం యస్.ఆర్.ఒ, అమలాపురం మండలం, అమలాపురం గ్రామం తాలూకు రి.స.నెం.411/1ఎ, బి రులలో చ.గ.2 ల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు.
తూర్పు:- పెంజర్ల ఫణీంద్రకుమార్ గారికి విక్రయించిన స్థలం
దక్షిణం:- పై 2వ ప్రతి
పడమర:- క్లయిమెంటు స్థలం
ఉత్తరం:- షేక్ అహమ్మద్ గారు వగైరాల స్థలం
వెరశి మొత్తం మూడు ప్రతుల తాలూకు చ.గ.77.29ల స్థలము యిందలి డాబా కొట్టు, రివాజు రాకపోకల మార్గములు, యావత్తు యీజిమెంటు హక్కులు సర్వం సహా.

ప్రాపర్టీ నెం.2:- దస్తావేజు నెం.4505/2025రు రీత్యా 3వ రెస్పాండెంట్ కు 1వ రెస్పాండెంట్ దఖలు పరచిన ఆస్తి వివరం

1వ ప్రతి:- డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం యస్.ఆర్.ఒ, అమలాపురం మండలం, అమలాపురం గ్రామం తాలూకు రి.స.నెం.411/1ఎ,బిరులలో చ.గ.56.58ల స్థలము యిందలి డోర్ నెం.5-2-131/25డిరు గల డాబా కొట్టుకు హద్దులు.
తూర్పు:- క్లయిమెంటుకు విక్రయించిన స్థలం - 41 అడుగుల 10 అంగుళాలు
దక్షిణం:- మున్సిపల్ సిమెంట్ రోడ్-12 అడుగుల 2 అంగుళాలు
పడమర:- జాయింటు గోడ-41 అడుగుల 10 అంగుళాలు
ఉత్తరం:- దిగువ 2వ ప్రతి-12 అడుగుల 2 అంగుళాలు
2వ ప్రతి:- డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం యస్. ఆర్.ఒ, అమలాపురం మండలం, అమలాపురం గ్రామం తాలూకు రి.స.నెం.411/1ఎ, బి రులలో చ.గ.18.71 ల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు.
తూర్పు:- క్లయిమెంటు స్థలం - 13 అడుగుల 9 అంగుళాలు
దక్షిణం:- పై 1వ ప్రతి-12 అడుగుల 3 అంగుళాలు
పడమర:- పెంజర్ల నగేష్ గారి స్థలం-13 అడుగుల 9 అంగుళాలు
ఉత్తరం:- దిగువ 3వ ప్రతి-12 అడుగుల 3 అంగుళాలు
3వ ప్రతి:- డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం యస్.ఆర్.ఒ, అమలాపురం మండలం, అమలాపురం గ్రామం తాలూకు రి.స.నెం.411/1ఎ, బి రులలో చ.గ.2 ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు.
తూర్పు:- క్లయిమెంటు స్థలం
దక్షిణం:- పై 2వ ప్రతి
పడమర:- పెంజర్ల నగేష్ గారి స్థలం
ఉత్తరం:- షేక్ అహమ్మద్ గారు వగైరాల స్థలం
వెరశి మొత్తం మూడు ప్రతుల తాలూకు చ.గ.77.29ల స్థలము యిందలి డాబా కొట్టు. రివాజు రాకపోకల మార్గములు, యావత్తు యీజిమెంటు హక్కులు సర్వం సహా.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

సాంబ్రాణి వెంకట సత్యనారాయణ
అడ్వకేట్,భీమవరం
తిక్కా వెంకట ప్రసాదరావు
అడ్వకేట్, అమలాపురం
అమలాపురం
ది.14-08-2025
సెల్.9440063075